


# ఈకాలం

THE HONEST TELUGU DAILY




శనివారం 28-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :120 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

### పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు వస్తేనే

# దేశాభివృద్ధి



- ప్రభుత్వంతో విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే అభివృద్ధి చేపట్టిన సంస్కరణలు ఇప్పుడిప్పుడే ఫలితాలిస్తున్నాయి - గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసాం
- వెబినార్ లో ప్రధాని నరేంద్ర మోదీ

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

### రాజ్యసభ కోసం

# పోటా పోటీ



● అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం ● తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు జట్టి కుసుమ కుమార్, విహెచ్లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి ● సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం ● అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే ● బీఆర్ఎస్కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే

# ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు



- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన సీబీఐ ఎవిన్యూ కోర్టు కేసు నుంచి కేజీవాల్,సిసోడియాలను డిశ్చార్జ్ చేసిన ధర్మాసనం - సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది- తీర్పు వినగానే కన్నీళ్ల పర్యంతమైన మాజీ సీంఎం - ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే గెలుపు మాదే - బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా ప్రధాని మోడీకి కేజీవాల్ సవాల్ కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని కీలక వ్యాఖ్యలు

# రేవంత్..

## హామీలిచ్చిన మీరే విస్మరిస్తే ఎలా

ఎన్నికల ముందు హామీలివ్వడం.. తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతు భరోసా నిధులు జమ చేయకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు.



ఈ మేరకు సీఎం రేవంత్ కు సంజయ్ బహిరంగ లేఖ రాశారు. "రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు అయిన వెంటనే వేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడ సభలో మీరే ప్రకటించారు. మీరిచ్చిన మాటను మీరే విస్మరిస్తే ఎలా?రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మందికి పైగా రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలివ్వాలి.

# న్యాయం చేయండి

**- నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులు డీజీపీకి విజ్ఞప్తి బాధితుల పక్షాన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య, కవిత, విశారదన్ చర్చలు**



నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామం బాధితులు డిజిపి శశిధర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డి జి పి శశిధర్ రెడ్డిని డిమాండ్ చేశారు.

### జీఐ ఆన్ వీల్స్ బస్సులపై

# జీఐ వారసత్వ ప్రదర్శన

- టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం బస్ ప్యానెల్పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం - కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి



దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శు క్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.

# సీఎం సీటు కోల్పోయి..

# పార్టీ మారినా 'పీఠం' దక్కలేదు!



## సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

## 2026 ఫలితాలు విడుదల





## మహిళా శిశు సంక్షేమంలో

## ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పోషకాహార లోపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు సన్నాహాలు
- త్వరలో బ్రేక్ఫాస్ట్ స్కీం
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క

మధురనగర్ లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా డీడబ్ల్యూఓలతో మంత్రి సీతక్క సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రాజ్యసభ కోసం పోటా పోటీ

**– అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం**
**– తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు జట్టి కుసుమ కుమార్, విహెచ్లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి**
**– సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం**
**– అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే బీఆర్ఎస్కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే**

రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న రెండు రాజ్యసభ సీట్లు కాంగ్రెస్ ఖాతాలోనే చేరనున్నాయి. శాసనసభలో పార్టీలకు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం, సమీకరణాలను బట్టి రెండు స్థానాలనూ కాంగ్రెస్ గెలుచుకోవడం లాంఛనమేనని రాజకీయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ శాసనసభ నుంచి రాజ్యసభకు ఎన్నికైన అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), సురేశ్ రెడ్డి పదవీకాలం ఏప్రిల్లో ముగియనుంది. దీనితో ఆ రెండు స్థానాల ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపునకు అవసరమైన ఎమ్మెల్యేల సంఖ్యను నిర్ధారించేందుకు ఒక సూత్రాన్ని పాటిస్తారు. అందుబాటులో ఉన్న రాజ్యసభ సీట్ల సంఖ్యకు ఒకటి కలిపి (2о1).. నమోదైన ఓట్ల సంఖ్య (119)తో భాగిస్తారు. ఆ వచ్చిన ఫలితానికి ఒకటిని కలిపి (39.6о1) గెలుపు కోసం అవసరమైన ఓట్ల సంఖ్యను నిర్ధారిస్తారు. ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం ఒక్కో స్థానానికి కనీసం 40 మంది ఎమ్మెల్యేల బలం అవసరం. ఎమ్మెల్యేలు ఎవరైనా ఓటింగ్కు గైర్హాజరైతే.. ఆమేరకు కనీసం అవసరమైన బలం తగ్గుతుంది.ఎవరి బలాబలాలు ఎలా ఉన్నాయంటే..ప్రస్తుతం కాంగ్రెసకు మిత్రపక్షం సీపీఐతో కలిపి 67 మంది ఎమ్మెల్యేలున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్కు పాల్పడినా అనర్హత నిబంధన వర్తించదు. ఈ లెక్కన బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వారినీ కలిపితే కాంగ్రెస్ బలం 77కు చేరుతుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పోగా బీఆర్ఎస్కు మిగిలినది 27 మందే. ఇంకా 13 ఓట్లు తక్కువగా ఉన్నాయి. దీనితో కాంగ్రెస్ ఒక సీటును నేరుగా, రెండో సీటును రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుచుకునే అవకాశం ఉంటుంది. బీజేపీ, ఎంఐఎం మద్దతు తీసుకున్నా బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా దక్కే అవకాశం లేదు. ఒకవేళ బీజేపీ, ఎంఐఎం ఓటింగ్కు దూరంగా ఉంటే.. ఫార్ములా ప్రకారం గెలవడానికి అవసరమైన ఓట్ల సంఖ్య 35కు తగ్గుతుంది. కాంగ్రెసకు 77 మంది బలం ఉండటంతో నేరుగా రెండు సీట్లనూ గెలుచుకుంటుంది. ఒకవేళ బీజేపీగానీ, ఎంఐఎంగానీ ఒక్క పార్టీయే ఓటింగ్కు దూరంగా ఉంటే.. విజయానికి అవసరమైన ఓట్ల సంఖ్య 38కి చేరుతుంది. అందులో మిగిలిన ఏ పార్టీ మద్దతు తీసుకున్నా బలం సరిపోదు. బీజేపీ, ఎంఐఎంతోపాటు ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా ఓటింగ్కు దూరంగా ఉంటే.. విజయానికి అవసరమైన ఓట్ల సంఖ్య 32కు తగ్గుతుంది. ఇదే జరిగితే కాంగ్రెసకు ఉన్న బలం మేరకు రెండు రాజ్యసభ సీట్లు నేరుగానే గెలుచుకుంటుంది.మొత్తంగా రెండు రాజ్యసభ స్థానాలూ కాంగ్రెసకే దక్కే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. రాజ్యసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు విప్పు ధిక్కరించి క్రాస్ ఓటింగ్కు పాల్పడినా అనర్హత నిబంధన వర్తించకపోవడం కూడా అధికార కాంగ్రెసకు కలిసి వస్తుందని అంటున్నాయి.రాజ్యసభ సీటుకోసం కాంగ్రెస్ లో తీవ్ర పోటీ.. రేసులో డజను మంది త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాల భర్తీ కి షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. తెలంగాణ లో రెండు స్థానాలతో కలుపుకుని దేశవ్యాప్తంగా 37 స్థానాలకు త్వరలో ఎన్నిక జరగనుంది. అయితే రాష్ట్రంలో ఖాళీ కానున్న రెండు స్థానాలు కాంగ్రెస్ కే దక్కే అవకాశం ఉంది. త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాల భర్తీ కి షెడ్యూల్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం, తెలంగాణ లో రెండు స్థానాలతో కలుపుకుని దేశవ్యాప్తంగా 37 స్థానాలకు త్వరలో ఎన్నిక జరగనుంది. అయితే తెలంగాణ లో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలు ఏ పార్టీకి దక్కనున్నాయి.. ఈ రెండు సీట్ల కోసం ఎవరు పోటీ పడుతున్నారనేది ఆసక్తిగా మారింది. తెలంగాణ నుంచి ఎంపీ లుగా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి, అభిషేక్ సింఘ్వి ల పదవి కాలం ఎప్రిల్ లో ముగియనుంది. ఆ లోపే కొత్త వారి ఎన్నిక పక్రియ ముగియనుంది. ఫిబ్రవరి 26 నుంచి నామినేషన్ లు స్వీకరించనున్నారు. మార్చి 16 పోలింగ్ జరగనుంది.రెండు స్థానాలు కాంగ్రెస్కే..?తెలంగాణ లో ఎన్నిక జరగనున్న రెండు రాజ్యసభ స్థానాలను ఎమ్మెల్యే లు ఎన్నుకొన్నారు... దీంతో ఆయా పార్టీ ఎమ్మెల్యే ల బలాబలాలు కీలకంగా మారాయి.. తెలంగాణ లో 119 ఎమ్మెల్యే లు ఉన్నారు.. అందులో అధికార కాంగ్రెస్ కు 66 మంది ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కు 37 మంది ఎమ్మెల్యేలు, ఎంఐఎం కు 7 మంది, బీజేపీ కి 8 మంది ,సీపీఐ కు ఒక్కరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఒక్క రాజ్యసభ సీటు గెలవాలంటే 40 మందిఎమ్మెల్యే ల మద్దతు అవసరం..ఇద్దరు ఎమ్మెల్యేలు గెలవాలంటే 80 మంది ఎమ్మెల్యే ల సపోర్ట్ అవసరం... అంటే ప్రస్తుతం కాంగ్రెస్ ఒక స్థానం మాత్రమే గెలిచే అవకాశం ఉంది. రెండో స్థానం కోసం కాంగ్రెస్ కు అవసరం. ఇక మంది ఎమ్మెల్యే ఉండగా అందులో 9 మంది కాంగ్రెస్ తో కలసి పనిచేస్తున్నారు.. దీంతో బీఆర్ఎస్ బలం 28 కి ఇతరుల మద్దతు బీఆర్ఎస్ కు 37 పడిపోయింది. దీంతో బీఆర్ఎస్ కు కూడా సొంతంగా సీటు గెలిచే బలం లేదు. అయితే కాంగ్రెస్ తనకు ఉన్న 66 మంది ఎమ్మెల్యేలకు తోడు, సీపీఐ కి చెందిన 1 ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ తో పనిచేస్తున్న 9 మంది ఎమ్మెల్యేలు కలుపుకుని 76 మంది ఎమ్మెల్యేల మద్దతు అవుతుంది. అయినా ఆ పార్టీ మరోస్థానం గెలవాలంటే మరో నలుగురు ఎమ్మెల్యే ల మద్దతు అవసరం... దీంతో ఎంఐఎం మద్దతు తో రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. పోటీలో పలువురు ఆశావాహులు..కాంగ్రెస్ లో రాజ్యసభ సీటు ఆశీస్తున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది.. ప్రస్తుతం పదవికాలం ముగుస్తున్న అభిషేక్ సింఘ్వి కి మరోసారి రెన్యూవల్ చేసే అవకాశం ఉంది.. జాతీయ స్థాయిలో పార్టీ అవసరాల దృష్ట్యా అభిషేక్ సింఘ్వి పేరు మరోసారి ప్రతిపాదించే అవకాశం ఉంది.. ఇక ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి తరపున పోటీ చేసిన తెలంగాణ కు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినప్పుడే కాంగ్రెస్ అదిష్టానం సుదర్శన్ రెడ్డి కి రాజ్యసభ హామీ ఇచ్చినట్లు గా ప్రచారం జరుగుతోంది.. ఇక మరోనేత వీహెచ్ పేరు చర్చలో ఉంది... మరోనేత సీఎం కు అత్యంత సన్నిహితుడు, సీఎం సలహాదారు వేం నరెందర్ రెడ్డి పేరు కూడా పార్టీ నేతల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వేం నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ప్రయత్నం చేసినా సామాజిక సమీకరణాల వల్ల ఎమ్మెల్సీ రాలేదు.. దీంతో రాజ్యసభ కు వేం ను పంపిస్తారని జోరుగా చర్చ జరుగుతోంది. వీరితో పాటు నిజమాబాద్ కు చెందిన ఈరవత్రి అనీల్, జగిత్యాలకు చెందిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్లు కూడా చర్చలో ఉన్నాయి. వీరేకాక ఇంకా చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. మొత్తంగా దజనుమందికి పైడా నేతలు సీటు ఆశిస్తున్నారు. ఉన్న రెండు స్థానాలకు డజను మంది పేర్లు చర్చలో ఉండగా.. ఆశావాహులు మాత్రం తమ వంతు ప్రయత్నం తాము చేస్తున్నారు. గాంధీ భవన్ లో కాంగ్రెస్ నుంచి రాజ్యసభ కు ఎవరిని పంపిస్తారు అనే దానిపై జోరుగా చర్చ జరుగుతుంది. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఆ ఇద్దరు ఫిక్స్ కాంగ్రెస్ అనూహ్య ఎంపిక? కాంగ్రెస్ అధినాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావటంతో అభ్యర్థుల ఖరారు పైన ఒక నిర్ణయానికి వచ్చింది. తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో పార్టీ ఇద్దరు అభ్యర్థులను దాదాపు ఖరారు చేసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ తో చర్చల తరువాత ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. అయితే, బీఆర్ఎస్ పోటీకి దిగకుంటే కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు ఏకగ్రీవంగా పెద్దల సభకు వెళ్లటం ఖాయంగా కనిపిస్తోంది.రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయింది. తెలంగాణ సహా 10 రాష్ట్రాల్లో 37 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో తెలంగాణ నుంచి రెండు స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి. ప్రస్తుతం తెలంగాణ నుంచి పెద్దల సభలో సభ్యులుగా ఉన్న బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వి పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. వీరి స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సభ్యులు ఎంపిక కావాల్సి ఉంది. అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలంతో కాంగ్రెస్ రెండు స్థానాలు దక్కించుకోవటం సులభంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో.. రెండు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. ఢిల్లీ వర్గాల సమాచారం మేరకు ప్రస్తుత సభ్యులు అభిషేక్ సింఘ్వి కి తిరిగి రెన్యువల్ కానుంది. సింఘ్వి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం న్యాయ వ్యవహారాల్లో కీలకం గా మారారు. అదే సమయంలో కాంగ్రెస్ అధినాయకత్వానికి సన్నిహిత నేత కావటంతో ఆయనకు తిరిగి అవకాశం ఖాయంగా కనిపిస్తోంది.అభిషేక్ సింగ్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిల వైపు మొగ్గ సింఘ్వి.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వైపు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మొగ్గ చూపుతుంది. కాగా, రెండో స్థానం కోసం సుప్రీం మాజీ న్యాయమూర్తి. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిన్ సుదర్శన్ రెడ్డి పేరు ఖరారు చేసినట్లు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన్ను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ తమ అభ్యర్థులను పోటీకి దింపకుంటే.. ఈ ఇద్దరి ఎన్నిక లాంఛనంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ పోటీకి దిగితే మార్చి 16న పోలింగ్, అదే రోజు సాయంత్రం 5గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. సుదర్శన్ రెడ్డి ని బరిలోకి దింపితే పోటీ ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దేశంలోనే అత్యంత లబ్ద ప్రతిష్ఠులైన ప్రగతిశీల న్యాయకోవిదునిగా కాంగ్రెస్ నాయకత్వం గతంలోనే అభివర్ణించింది. సుదర్శన్ రెడ్డికి సుదీర్ఘ, గొప్ప న్యాయపరమైన అనుభవం ఉందని, ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా, గువాహటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారని ఉప రాష్ట్రపతి ఎన్నిక సమయంలోనే ఖర్గే వివరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిబద్ధతతో, ధైర్యంతో పోరాడుతున్నారని తెలిపారు. దీంతో.. ఇప్పుడు సుదర్శన్ రెడ్డిని పెద్దల సభకు పంపాలని కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. చివరి నిమిషంలో మార్పులు లేకుంటే సుదర్శన్ రెడ్డి, సింఘ్వి తెలంగాణ నుంచి పెద్దల సభకు వెళ్లటం ఖాయంగా కనిపిస్తోంది.జట్టి కుసుమ కుమార్, విహెచ్లకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి : ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కోరిన జగ్గారెడ్డి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్ కు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్, స్టూడెంట్ లీడర్.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి. హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# జీఐ ఆన్ వీల్స్ బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

**– టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం ్న బస్ ప్యానెల్పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం**
**– కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా**
**– జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్. టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి**

దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## భారత్ పరిణత ప్రజాస్వామ్యమేనా?

న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో, పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శనకు తీవ్ర ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. ఆగ్రహం, పరిహాసం, నీతి పాఠాలు... ఆ ఘటన చోటుచేసుకున్న కొద్ది నిమిషాలలోనే సామాజిక మధ్యమాలలో ఈ అసంకల్పిత ప్రతిస్పందనలు వ్యక్తమయ్యాయి. ప్రైమ్ టైమ్ టీవీ షోలలో ఆ నిరసన ప్రదర్శన ఉదంతానికి సంబంధించిన వీడియోను మళ్లీ మళ్లీ చూపారు. యాంకర్ల వ్యాఖ్యలు: కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన 'దారితప్పిన నిరసన', 'నివ్వెరపరిచింది', 'కలవరపరుస్తోంది' ఇంకా, 'దేశ ప్రతిష్ఠను మంటగలిపింది' అని కూడా గట్టిగా అన్నారు.నిజానిజాలను తరచి చూద్దాం. యువజన కాంగ్రెస్ కార్యకర్తల నిరసనపై విమర్శనాత్మక ప్రతిస్పందనలు పూర్తిగా న్యాయబద్ధమైనవే. ఒక అంతర్జాతీయ సదస్సు సందర్భంగా అటువంటి నిరసన ప్రదర్శన ఒక పేలవమైన రాజకీయ వ్యక్తీకరణ అని నేను భావిస్తున్నాను. ఇంకా సంతకాలు చేయని భారత్––అమెరికా వాణిజ్య ఒప్పందంతో ఆ అంతర్జాతీయ ఏఐ సదస్సుకు ఎలాంటి సంబంధం లేదు. అయినా కాంగ్రెస్ కారకర్తలు తమ నిరసనకు అంతర్జాతీయ సదస్సు జరుగుతున్న ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నారు. మీరు ఆ నిర్ణయంతో ఏకీభవించవచ్చు లేదా ఏకీభవించకపోవచ్చు. ప్రజాస్వామిక చర్చ కచ్చితంగా అటువంటి అభిప్రాయభేదాలపైనే ఆరంభముతుంది. ప్రతి నిరసన వివేకవంతమయింది కాదు. ప్రతి నినాదం ప్రతి ఒక్కరినీ ఒప్పించలేదు. యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన వలే ప్రతి నిరసన కూడా మీడియా దృష్టిని తమపై కేంద్రీకరింప చేసుకునే లక్ష్యంతోనే నిర్వహించడం కద్దు. మీరు ఒక నిరసన ప్రదర్శనను ఏవగించుకోవచ్చు. అయితే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కుకు చట్టబద్ధత లేకుండా చేయడం అంగీకరించాల్సిన విషయం కాదు. శాంతియుతంగా నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడిని బెయిల్ మంజూరుకు ఆమోదయోగ్యంకాని న్యాయ నిబంధనల కింద అరెస్ట్ చేశారు. 'జాతికి వ్యతిరేకంగా 'కుట్ర' చేశారని కూడా యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై అభియోగాలు మోపారు. ఇది నిరసన ప్రదర్శనలపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఢిల్లీ పోలీసులు గుజరాత్ పోలీసులు పరిపూర్ణత నిచ్చిన నిబంధనలనే అనుసరించి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఎటువంటి బహిరంగ సమావేశాలనైనా అడ్డుకునేందుకై గుజరాత్ పోలీసులు తరచూ నిరంతరాయంగా సెక్షన్ 144ను అమలుపరిచేవారు. పోలీసులు ఆ సెక్షన్ను అలా అమలుపరచడం న్యాయ సమ్మతం కాదని, పౌరుల హక్కులపై రాజ్యాంగ విరుద్ధంగా ఆంక్షలు విధించడమేనని గుజరాత్ హైకోర్టు గత ఏడాది ఒక తీర్పులో స్పష్టం చేసింది. ఒక విధంగా మోదీ––షాల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న గుజరాత్ రాజ్యాధికార నమూనా జాతీయ స్థాయికి చేరుకున్నది. ఇప్పుడు దీనిని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు (బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు కూడా) అమలుపరుస్తున్నాయి. తమ రాజకీయ ప్రత్యర్థులకు ఇబ్బందులు సృష్టించేందుకు స్థానిక పోలీసులను నిస్సిగ్గుగా ఉపయోగించుకోవడం సాధారణమైపోయింది. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకనే ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. ఇది ప్రమాదకరమైన ధోరణి. ప్రజా జీవితంలో ప్రజాస్వామిక అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయి. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు వివాదాస్పద అంశాలపై మాట్లాడకుండా పాలకపక్ష సభ్యులు అడ్డకుంటున్నారు. ప్రజాస్వామిక చర్చకు ఇదెలా దోహదం చేస్తుంది? పార్లమెంటులో చట్టాలపై ఎలాంటి చర్చ లేకుండానే వాటిని ఆమోదింప జేసుకోవడంలో పాలకపక్షం ఆరితేరిపోయింది. అధికారంలో ఉన్నవారికి ఇబ్బంది కలిగించే ప్రశ్నలు సంధించేందుకు ప్రధాన స్రవంతి మీడియా సంకోచిస్తోంది. విశ్వవిద్యాలయాలలో ప్రత్యామ్నాయ అభిప్రాయాలను వ్యక్తం చేసేవారిని 'జాతి––వ్యతిరేకులు'గా ముద్ర వేస్తున్నారు. పౌర సమాజం కూడా అధికారంలో ఉన్నవారిని సవాల్ చేసేందుకు సాహసించలేకపోతోంది. తాము నిర్వహిస్తోన్న ఓ కార్యక్రమంలో ప్రసంగించేందుకు నటుడు నసీరుద్దీన్ షాను ముంబై విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. తీరా ప్రసంగించాల్సిన రోజు సమీపిస్తుండగా ఎటువంటి వివరణ ఇవ్వకుండానే ఆ ఆహ్వానాన్ని రద్దు చేసింది. మోదీ సర్కార్ను విమర్శిస్తుండడమే నసీరుద్దీన్ షా చేసిన అపరాధం! యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు తదితరులు కూడా అధికారంలో ఉన్నవారికి భయపడుతున్నారు. సర్వత్రా భయం రాజ్యమేలుతోంది.ఇబ్బందికరమైన వాస్తవాలనే కాకుండా తప్పుడు విషయాలనూ అతిగా మాట్లాడేందుకు అనుమతించి రక్షణ కల్పించే వ్యవస్థే ప్రజాస్వామ్యం. మనం ఆమోదించే నిరసన ప్రదర్శనల పట్ల ఎలా వ్యవహరిస్తున్నామన్నది కాకుండా మనకు ఆగ్రహం కలిగించే అసంబద్ధ నిరసనలకు ఎలా ప్రతిస్పందిస్తున్నామన్నదే ప్రజాస్వామిక పరిణతికి గీటురాయి. అయితే పాలకుల ప్రవృత్తి ఇందుకు విరుద్ధంగా ఉంటున్నది. బెయిల్కు అవకాశంలేని ఆరోపణలనేవి తీవ్ర నేరాలకు పాల్పడినవారిపై మోపడానికి మాత్రమే ఉద్దేశించినవి. అంతేగానీ శాంతియుతంగా భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిని కట్టడి చేసేందుకు వారిపై అటువంటి ఆరోపణలు మోపకూడదు. అటువంటి చర్య అరెస్టయినవారినే కాకుండా ఇంకా చాలా మందిని ప్రభావితం చేస్తుంది. అందులోని సంకేతం సూక్ష్మమైనదేకానీ శక్తిమంతమైనది: నిరసన తెలిపితే భారీ మూల్యం చెల్లించడం అనివార్యమవుతుంది.భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను అరాచకంగా భావించకూడదు. అలా భావించడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజా సార్వభౌమాధికారం, జవాబుదారీతనం ప్రాతిపదికన నిర్మితమవుతాయి. చర్చలు వాటిని బలోపేతం చేస్తాయి. మరి అసమ్మతి, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణ శాంతిభద్రతలకు ముప్పుగా పరిగణించడం ప్రజాస్వామ్య పటిష్ఠతకు ఎలా దోహదం చేస్తుంది? స్వేచ్ఛగా సమావేశమయ్యేందుకు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు ప్రజలకు హక్కు ఉండితీరాలి. లోపభూయిష్ఠ నిరసన ప్రదర్శనల వల్ల కాకుండా ప్రజాస్వామిక అవకాశాలు తగ్గిపోవడం వల్లే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనమవుతాయన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శనల వల్ల భారతదేశ గౌరవానికి భంగం కలిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎప్పుడూ ప్రతీకాత్మకతకు రంగస్థలాలుగా ఉండడం పరిపాటి. ప్రజల నిరసన మౌన ప్రదర్శనలు, నిరాహారదీక్షలు తదితర రూపాల్లో వ్యక్తమవుతుంది. నిరసన ప్రదర్శనలు ఒక తీర్చిదిద్దిన పద్ధతిలో జరగవు. అలాగే అవి ఆహ్లాదకరంగా కూడా ఉండవు. నిరసన కార్యక్రమాల స్వభావమే అలా ఉంటుంది. 2004లో మణిపూర్ మహిళలు ఇంఫాల్లో అసోం రైఫిల్స్ ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించిన నగ్న ప్రదర్శనను గుర్తుచేసుకోండి. ఆ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతి పరిచింది. యావద్భారతదేశాన్ని కుదిపివేసింది. మణిపూర్లో అణచివేతల క్రూరత్వాన్ని ప్రపంచానికి చాటింది. ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన జాతీయ అవమానంగా పరిగణించడం సబబేనా? భారత గణతంత్ర రాజ్య గౌరవం సమున్నతమైనది, దృఢమైనది. రాజకీయ నిరసన ప్రదర్శనలు ఆ గౌరవానికి ఎటువంటి హాని కలిగించలేవు.

# డ్రైవర్ల అప్రమత్తత వల్లే ప్రమాదాలు తగ్గుతాయి..

**-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టీకరణ**

**-అరైవ్ అలైవ్ 2026 రెండో దశలో ఉచిత కంటి, వినికిడి పరీక్షలు**

డ్రైవరు అప్రమత్తంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించే అవకాశాలు ఉంటాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రెండవ దశ కార్యక్రమం నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వినికిడి పరీక్ష శిబిరాన్ని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య శుక్రవారం ప్రారంభించారు. ఈ శిబిరానికి స్థానిక లయన్స్ ఐ హాస్పిటల్ యాజమాన్యం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి వైద్యుల సహకరంతో భారీ వాహన, ఆటో, అంబులెన్సు డ్రైవర్లకు సమగ్ర కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించి, దూరదృష్టి లోపం, చూపు మందగించడం, కంటి ఒత్తిడి వంటి సమస్యలు ఉన్న డ్రైవర్లను గుర్తించారు. చూపు సమస్యలు ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్ళజోళ్లను, డ్రాప్స్, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అత్యవసర సమయం లో సి.పి.ఆర్ చేసి ఏ విధముగా ప్రాణాలు కాపాడవచ్చో ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం, లేన్ క్రమశిక్షణ లోపం, అలసటతో



వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తాయని వివరించారు. ప్రయాణికుల ప్రాణ భద్రత డ్రైవర్ల బాధ్యతేనని తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, డ్రైవర్లలో చూపు సంబంధిత సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి డ్రైవర్ కాలానుగుణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సరైన చూపు, ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు గణనీయంగా దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.సీ.పీ(అడ్మిన్), బస్వారెడ్డి, అడిషనల్ డీ.సీ.పీ (ఏ.ఆర్) .రామ్ చంద్ర రావు, ఏ.సీ.పీ లు ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రాజా శేఖర్, మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్.ఐ లు వినోద్, తిరుపతి, శ్రీనివాస్, ఐరాడ్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్, సెక్రటరీ హరీష్ స్వామి, లయన్స్ కంటి హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ దీప్తి, అలేఖ్య, వైశాలి, డాక్టర్ వినోద్ కుమార్, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రమ దాన కార్యక్రమం లో పాల్గొన్న బస్వాపూర్ సర్పంచ్..




కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాల్గవ వార్డు లో శ్రమ దాన కార్యక్రమం లో పాల్గొన్న బస్వాపూర్ సర్పంచ్. శ్రీమతి. వి. రమణ సురేష్ గొండ పంచాయతీ కార్యదర్శి. భారద్వాజ్. ఉప సర్పంచ్. బి. అనిల్ కుమార్. మల్టీపర్పస్ కార్మికులు. ఎం గంగారం. జి. కిషన్. జి. యశ్వంత్. మారుతి గొండ. నాగగొండ. తదితరులు పాల్గొన్నారు. బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రపహాడ్.. కమ్యూనిటీ ప్లాంటేషన్లో వాటర్ డే లో పాల్గొన్న. సర్పంచ్. ఉప సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి. కారోబారి. ఫీల్డ్ అసిస్టెంట్. ఏపీవో. జిపి ట్రాక్టర్ డ్రైవర్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మరియు బిజెపి నేతల మధ్య ఘర్షణ

**- బల్మూరు మండలంలో ఏర్పడ్డ ఉద్రిక్త వాతావరణం**



నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బల్మూరు లో కాంగ్రెస్ నేత ఖాదీర్, బిజెపి నేత సీతారాం రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి పరస్పర దాడులకు దారితీసింది. ఈ ఘటనలో గాయపడిన మాజీ ఎంపీటీసీ ఖాదీర్ బల్మూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విరుపార్టీల నేతలు పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా, నేడు ఇరువర్గాలు ఆందోళనకు పిలుపునివ్వడంతో బల్మూరు మండల కేంద్రంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఇరువర్గానికి ఎలాంటి పాత కక్షలు లేవని దాడులకు పాల్పడడానికి రాజకీయాలు మాత్రమే కారణమని గ్రామ యువకులు పేర్కొన్నారు. యువతకు రాజకీయ స్ఫూర్తిని ఇవ్వాల్సిన సీనియర్ నాయకులే దాడులకు పాల్పడడం సరైనది కాదని యువకులు హెచ్చరించారు.

# సలేశ్వరం జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**- మార్చి 18న ప్రారంభం కానున్న నల్లమల్ల అమర్నాథ్ యాత్ర**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల్ల అమర్నాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చెంచు యువకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింగమయ్య స్వామి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఏ విధంగా స్వామివారి జాతర ఏర్పాట్లలో స్థానిక చెంచు యువత చురుగ్గా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. సలేశ్వరం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని చెంచు యువత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చారకొండ బాలకృష్ణ మరియు లింగమయ్య స్వామి జాతర నిర్వాహక కమిటీ సభ్యులు, చెంచు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో వన్యప్రాణుల జీవన విధానంపై అవగాహన సదస్సు

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సైలు, సీఐలు, స్నేక్ క్యాచర్ సుమన్**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వన్యప్రాణుల జీవన విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 27.02.2026 శుక్రవారం రోజున పోలీస్ శాఖ మరియు ఎన్విరాన్మెంటల్ అండ్ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు వన్యప్రాణులు, జీవవైద్యం మరియు పాముల జీవన విధానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. స్నేక్ క్యాచర్ సుమన్ సేవలు మరువలేని అంటూ డిఎస్పి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ తో పాటు సిఐ నాగరాజు, ఎస్సై లు సద్దాం హుస్సేన్, ఇందిరా మరియు నియోజకవర్గం అన్ని మండలాల్లోని ఎస్ఐలు, సిఐలు మరియు స్నేక్ క్యాచర్ సుమన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో మార్చి 2 తేదీ సోమవారం సైన్స్ డే సందర్భంగా జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యడమ హేలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో అంగిరేకుల శంకరయ్య ఫంక్షన్ హాల్ విద్యార్థులకు సైన్సు అట్లా అవగాహన కార్యక్రమం నిర్వహించబడునుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ వల్ల ఉండే ప్రయోజనాలు, సైన్స్ ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులు ప్రదర్శన చూపించమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరు అవుతారని జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యడమ హేలరాజ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులను తొలగించాలి

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వటవలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలు దాటినా కూడా టీచర్లు రాకపోవడంతో పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు నిరసనను తెలిపారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులకు గాను ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారని, వారు కూడా సమయానికి రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని మండిపడ్డారు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించి ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం సరికాదని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులను వెంటనే విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిఈఓ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# మామిళ్ళపల్లి లో రేపటి నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**- గ్రామస్తులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని... ఆలయ కమిటీ సభ్యులు**



నాగర్ కర్నూలు జిల్లా పునందల మండలం మావిళ్ళపల్లిలో రేపటి నుంచి మార్చ్ 5 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఉదయం అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని మార్చి 2న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం అదేవిధంగా 3వ తేదీ రాత్రి స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు. మార్చి 4వ తేదీన అశ్వవాహన సేవ మరియు ఐదవ తేదీన నాగవెల్లి తో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉన్నాయని ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు తెలియజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని, భక్తులు భారీగా తరలిరావాలని ఆలయ కమిటీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో యుద్ధప్రతిపాదికన డ్రైనేజీ పనులు - కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ చొరవ



వర్షపు నీటి ఇబ్బందులకు చెక్: రంగంలోకి దిగిన 7వ వార్డు కౌన్సిలర్ ప్రజల వెంటే కౌన్సిలర్ కొల్లి రవికిరణ్: క్షేత్రస్థాయిలో సమస్యల పరిశీలన తక్షణమే స్పందించిన కౌన్సిలర్: హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా తలెత్తిన ప్రజా సమస్యలపై స్థానిక కౌన్సిలర్ కొల్లి రవికిరణ్ ప్రత్యేక దృష్టి సారించారు. వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆయన తక్షణ చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వార్డులోని లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు జేసీబీ సహాయంతో డ్రైనేజీలను క్లీన్ చేయించారు. నీటి ప్రవాహం సజావుగా సాగేలా అవసరమైన చోట్ల కొత్తగా సిమెంట్ పైపులను (తూ రలు) వేయించి రహదారి సమస్యను పరిష్కరించారు. వర్షం తగ్గుముఖం పట్టగానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులను దగ్గరుండి పర్యవేక్షించిన కౌన్సిలర్ చొరవపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక ఎమ్మెల్యే పర్యటన

**- కాలనీవాసులతో మాట్లాడి సమస్యలపై చర్చ**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో శుక్రవారం ఉదయం పలు వార్డుల్లో మార్నింగ్ వాక్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటించారు. అడ్డా కూలీలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా వార్డుల్లోని కాలనీవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలపై చర్చించారు. మునిసిపాలిటీలోని సమస్యలన్నింటినీ వార్డుల వారిగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ మురళి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**- మన్ననూర్ ఆశ్రమ పాఠశాలలో క్వార్టర్స్, డైనింగ్ హాల్ నిర్మాణం**



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల (బాలికల) లో వార్డెన్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో నూతన భవనానికి సర్పంచ్ మంజుల రాజారాం భూమి పూజ చేయడం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల కోసం క్వార్టర్స్ మరియు విద్యార్థుల కోసం అదనంగా ఒక డైనింగ్ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని హాస్టల్ వార్డెన్ తిరుపతమ్మ గారు తెలిపారు. విద్యార్థులు ఎక్కువ కావడంతో డైనింగ్ హాల్ కి ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో వార్డెన్ తిరుపతమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వానికి వినతి పత్రాన్ని అందించారు. తమ వినతీ పత్రాన్ని స్వీకరించిన ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు తిరుపతమ్మ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తో పాటు ఏఈ మరియు డిఈ, ఎంపీటీసీ దాసరి శీను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఏడుపాయల ఆలయం మూసివేత




చంద్రగ్రహణం సందర్భంగా మార్చి 3న మంగళవారం ఏడుపాయల వన దుర్గాభవాని మాత ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఈవో వీరేశం తెలిపారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, అలంకరణ ముగిశాక 6 గంటల నుంచి ద్వారాలు మూసివేయనున్నట్లు చెప్పారు. ఆ రోజున అన్ని రకాల పూజలు, సేవలను నిలిపివేస్తామన్నారు. తిరిగి మార్చి 4న బుధవారం ఉదయం శుద్ధి, సంప్రోక్షణ అనంతరం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామని



# రాఖీ పండక్కి భోగి

కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో 'భోగి' పేరుతో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతోంది. కేకే రాధామోహన్ నిర్మాత. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ బుధవారం ఫస్ట్‌లుక్‌ని పంచుకుంది. సాధారణంగా చాక్లెట్‌బాయ్‌లా ప్రేమకథల్లో ఒదిగిపోయే శర్వా.. ఈ సినిమాలో తను పోషిస్తోన్న గంగ పాత్ర కోసం ఓ కొత్త మేకోవర్‌ని చూపించారు. మాసిన జుట్టు.. డార్క్ స్కిన్.. గుబురు మీసాలతో చేతిలో కత్తి పట్టుకుని రగ్గడ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో రెండు యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఆసక్తికర కథతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్ మన్నె.



# వృషకర్మ ప్రపంచంలోకి ఆ రోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. ఈ గ్లింప్స్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని.. దీని కథను ప్రేక్షకులకు పరిచయం చేయనుంది చిత్రబృందం. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా అలరించనున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆ లోటు తీరింది: రాజమౌళి

"బాహుబలి', 'ఈగ' లాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మన దగ్గర మోషన్ క్యాప్చర్ సాంకేతికత అందుబాటులో ఉంటే బాగుండేదని అనుకునేవాణ్ని" అని దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఇప్పుడా సాంకేతికత అన్నపూర్ణ స్టూడియోలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 'వారణాసి' సినిమా కోసం అన్నపూర్ణలోని ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని వాడి కీలక సన్నివేశాలు తీశామని.. అవి అద్భుతంగా వచ్చాయని తెలియజేశారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సాంకేతికతను అన్నపూర్ణ సంస్థ, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ..

"భారతదేశంలో ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు ఉన్నారు. కానీ, ఆ అధునాతన సౌకర్యాలు ఇక్కడ లేవు. కానీ, ఇప్పుడా లోటు ఏ అండ్ ఎంతో తీరిపోయింది. దీని ద్వారా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఆలోచనాధోరణిని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా చూసిన మోషన్ క్యాప్ ల్యాబ్‌లలో ఏ అండ్ ఎం అత్యంత కచ్చితమైనది. పని తీరు చాలా గొప్పది. 'వారణాసి'లోని కీలక సీన్స్ ఇక్కడే షూట్ చేశాం. ఫలితాలు అద్భుతంగా వచ్చాయి" అన్నారు."ఇప్పుడు భారత సినిమా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇదింకా ఎత్తుకు చేరాలి" అన్నారు అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో శోభు యార్లగడ్డ, బ్రెట్ ఇనెసన్ తదితరులు పాల్గొన్నారు.



# 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ.. జీవీ ప్రకాష్ సరసన హీరోయిన్ ఛాన్స్

బేబీ' చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగానే కాక నటుడిగానూ బిజీగా ఉన్న జీవీ ప్రకాష్, ప్రస్తుతం వరుసగా వినూత్న చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆయన హీరోగా విఘ్నేష్ కార్తిక్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం.

గతంలో అజిత్ హీరోగా వచ్చిన 'వలిమై' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన వైష్ణవి.. ఇప్పుడు జీవీ ప్రకాష్? సినిమాతో హీరోయిన్‌గా పూర్తి స్థాయిలో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక లవ్ మీ, జాక్ చిత్రాల్లో నటించిన వైష్ణవికి ఆశించిన స్థాయి విజయాలు రాలేదు. ప్రస్తుతం 'బేబి' కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ ఆనంద్ దేవరకొండకు జంటగా 'ఎపిక్' చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె కడలి అనే పాత్ర పోషిస్తోంది. '90s' వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది.




# 'పెద్ది' క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం.. సెకండ్ సింగిల్ ఎప్పుడంటే?

'చికిరి చికిరి' అంటూ అటు యూత్‌ను, ఇటు సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేశారు రామ్ చరణ్ . పాటలో చరణ్ వేసిన హుక్ స్టెప్‌ను ఎంతమంది రీక్రియేట్ చేశారో లెక్కేలేదు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ మరోసారి చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పెద్ది' జాన్వీ కపూర్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా నుంచి మరో పాట యువతను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది.'నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే నువ్వేమి పొడిచావనే!! రై రై రారా రై రై రారా..' అంటూ సాగే పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఈ పాట మిమ్మల్ని మరింత ఉత్తేజితం చేస్తుంది" అని పేర్కొన్నారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ మూవీ మార్చి 27న విడుదల కావాల్సి ఉంది. ఇంకా కొంత భాగం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండటంతో ఏప్రిల్ 30కి వాయిదా పడింది. మరోవైపు 'చికిరి చికిరి' పాట రికార్డులు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగు లిరికల్ వీడియో ఇప్పటికే 175 మిలియన్ల వ్యూస్ దాటేసింది.

# ఫ్యాన్స్‌కు ఫుల్ మాస్ ట్రీట్.. ఐదోసారి అదే దర్శకుడితో అజిత్ కుమార్

కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ అనగానే వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు గుర్తొస్తాయి. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ జోడీ బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అజిత్ తన 65వ ప్రాజెక్ట్ కోసం మరోసారి శివకే మొగ్గు చూపినట్లు కోలీవుడ్ సమాచారం.ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శివ, అజిత్‌తో తన తదుపరి చిత్రం గురించి స్పందించారు. అభిమానులు చాలా కాలంగా తమ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని చెప్పారు.ఈసారి స్టోరీ విషయంలో ఓ కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నామని శివ హింట్ ఇచ్చారు. సూర్య హీరోగా శివ తీసిన 'కంగువ' చిత్రం డిజాస్టర్ అయింది. ఈ నేపథ్యంలో అజిత్‌తో ఎలాంటి సినిమా చేయబోతున్నాడా అనే ఆసక్తి నెలకొంది.



# క్రేజీ మల్టీస్టారర్.. ప్రకటించిన అనిల్ రావిపూడి



చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకూ చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేశ్ కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో తన తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్లు గురువారం అనిల్ ప్రకటించారు."మొదటి 'వంద కోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేశ్ గారితో.. 'మొదటిసారి బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో నందమూరి కల్యాణ్‌రామ్ గారితో కలిసి 2027 మొదటి పండగకి మీ, ముందుకు వస్తున్నాం"

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149